

రామడుగు: మండల కేంద్రంలో సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న సుంకె దీవెన



గంగాధర: మధురానగర్‌లో సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న యూత్ నాయకులు

# జోరుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

- **చొప్పదండి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణుల ప్రచారం**
- **ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించిన నాయకులు, కార్యకర్తలు**



రామడుగు: కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చొప్పదండి (రామడుగు), నవంబర్ 4: రామడుగు మండలం వెలిచాల, రుద్రారం, కొక్కెరకుంట, వన్నారం, పందికుంటపల్లె, దేశరాజ్‌పల్లె, కిష్టంపల్లె గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శనివారం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. అలాగే, మండల కేంద్రంలో సుంకె రవిశంకర్ సతీమణి సుంకె దీవెన ఇంటింటా తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు. కారు గుర్తుకే ఓటు వేసి ఎమ్మెల్యేగా సుంకె రవిశంకర్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణా రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, సీనియర్ నాయకుడు కలిగేటి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ వీర్ల రవీందర్ రావు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

***మధురానగర్‌లో..***

గంగాధర, నవంబర్ 4: మండలంలోని మధురానగర్‌లో బీఆర్ఎస్ యూత్ నాయకుడు బోయినపల్లి ప్రతీక్, సుంకె దీక్షిత్, బీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ ద్యావ మధుసూదన్‌రెడ్డి, యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు బందారపు అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ యువజన విభాగం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి గ్రామస్తులకు సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని గ్రామస్తులను కోరారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తాళ్ల సురేశ్, పెంచాల చందు, బండారి శ్రీనివాస్, జుర్రు రవి, సాయిల్ల సంతోష్, ఇరుగురాల రవి, లంక హరిబాబు, మామిడిపెల్లి అఖిల్, గంగాధర సంపత్, చిలుముల సుధాకర్, ఈర్ల మహిపాల్, గంగాధర శ్రీకాంత్, గుంటుకు ఆంజనేయులు, మ్యాకల కరుణాకర్, శనిగరపు వెంకటేశ్, వెడవెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక



మంగళపల్లి ఉపసర్పంచ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

- **పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్**
- **బీఆర్ఎస్‌లో పలువురి చేరిక**

చొప్పదండి, నవంబర్ 4: నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పార్టీ చొప్పదండిఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ పెద్దెల్లి సురేశ్, పెద్దెల్లి రాయనర్సు, పెద్దెల్లి రాజయ్య, పెద్దెల్లి నర్సయ్యతోపాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ సేవలు చాలా అవసరమని, పదేళ్లలో రాష్ట్రాన్ని కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసుకున్నామని, మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని స్పష్టం చేశారు. తాను ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మి మంగళపల్లి ఉపసర్పంచ్ పెద్దెల్లి సురేశ్ ఆ పార్టీలో చేరిన 24 గంటలు కాక ముందే తన మనసు ఒప్పుకోక మళ్లీ బీఆర్ఎస్‌లో చేరాడని అన్నారు. ప్రతి ఇంట్లో గులాబీ కండువా కప్పుకొని బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు, సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ గొల్లపల్లి శ్రావణ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏనుగు స్వామిరెడ్డి, నాయకులు గాండ్ల లక్ష్మణ్, వేణు, బత్తిని సంపత్, చంటిబాబు, గంగస్వామి, పెద్దెల్లి ప్రభాకర్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన యజ్ఞవరాహస్వామి బ్రహ్మోత్సవాలు



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు

కమాన్‌చౌరస్తా, నవంబరు 4: జిల్లా కేంద్రంలోని యజ్ఞవరాహస్వామి ఆలయంలో 37వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ముగిసాయి. ఉదయం సుప్రభాతం, కొలువు, తోమాలసేవ, నిత్యహోమం నిర్వహించారు. అనంతరం రథోత్సవం కనుల పండువలా సాగింది. చూర్ణోత్సవ, వసంతోత్సవాల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, చక్రస్నానం నేత్రపర్వంగా జరిపించారు. రాత్రి శ్రీపుష్పయాగం, ఏకాంతసేవతో ఉత్సవాలు పరిసమాప్తమయ్యాయి. ఈ కార్యక్రమంలో సర్వవైదిక సంస్థానం ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ శ్రీభాష్యం వరప్రసాద్, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# బృహత్ పల్లె ప్రకృతి వనం అద్భుతం



బృహత్ పల్లెప్రకృతి వనంలో ఇస్రో శాస్త్రవేత్తలు

గంగాధర, నవంబర్ 4: హరితహారంలో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న బృహత్ పల్లె ప్రకృతి వనాలు అద్భుతమని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఇస్రో) శాస్త్రవేత్తలు కొనియాడారు. మండలంలోని ర్యాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన బృహత్ పల్లెప్రకృతి వనాన్ని శనివారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా గుట్టపై వనాన్ని ఏర్పాటు చేసి కాపాడడం బాగుందన్నారు. ఇక్కడ ఇస్రో శాస్త్రవేత్తలు జోషి, కుమార్, సాలమన్‌రాజు, బాయ్‌కుమార్, ఎంపీడీవో ఎన్ఆర్ మల్హోత్ర, సర్పంచ్ పానుగంటి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, ఉపాధిహామీ, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సుంకె రవిశంకర్ గెలుపునకు కృషి చేయాలి

కొడిమ్యాల, నవంబర్ 4: చొప్పదండి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు పిలుపునిచ్చారు. కొడిమ్యాల టౌన్, సూరంపేట, గంగరాంతండా గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేసి సుంకె రవిశంకర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



గంగారంతండా గ్రామంలో మాట్లాడుతున్న కృష్ణారావు, రాజనర్సింగరావు

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, నవంబర్ 4: నగరంలోని పలు సబ్ స్టేషన్లలో మెయింటనెన్స్ పనులు చేపడుతున్నందున ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్–2 ఏడీఈ సుధీర్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భగత్‌నగర్, ముకరంపుర, విఘ్నేశ్వర కాలనీ, వెంకటేశ్వర కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, ఎర్రగుట్టపల్లి, కట్టరాంపూర్ ఏరియా, అంబేద్కర్ స్టేడియం, కలెక్టరేట్ కాంప్లెక్స్, బస్టాండ్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, ఎల్ఐసీ ఆఫీస్, తిరుమల్ నగర్, గణేశ్ నగర్, హనుమాన్ నగర్, దోభీవాడ, కమాన్ ఏరియాకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యానగర్, విజయదుర్గా కాలనీ, ఆర్టీసీ వర్క్‌షాప్ వెనుక ప్రాంతం, ఆదిత్యనగర్, బ్యాంక్ కాలనీ, హిందుపురి కాలనీ, సీతారాంపూర్, సూర్యనగర్, తేజ స్కూల్ ఏరియా, బూత్ బంగ్లా ప్రాంతం, మెహర్‌నగర్, వరలక్ష్మీనగర్, రెనీ హాస్పిటల్, వావిలాలపల్లె, జ్యోతినగర్, చైతన్యపురి, ఐబీ చౌరస్తా, సీవీఆర్ఎన్ రోడ్డు ప్రాంతాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# ఎమ్మెల్యే సుంకె వాహనం తనిఖీ

కొడిమ్యాల మండలం దొంగలమర్రి చెక్‌పోస్టు వద్ద చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నియమావళిని అనుసరించి వాహనంలో తనిఖీ చేయగా ఎమ్మెల్యే సహకరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

**-కొడిమ్యాల, నవంబర్ 4**




ఎమ్మెల్యే రవిశంకర్ వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు